నూతన 'జీపీ'ల ఘనత కేసీఆర్‌దే

- సంబురాల్లో గిరిజన తండావాసులు
- కేసీఆర్, దయాకర్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం

బొత్తలతండాలో కేసీఆర్, దయాకర్‌రావు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న గిరిజనులు, బీఆర్ఎస్ శ్రేణులు

పెద్దవంగర, ఆగస్టు 8: పరిపాలనా సౌలభ్యం కోసం మాజీ సీఎం కేసీఆర్ గిరిజన తండాలు, ఆవాస ప్రాంతాలను ప్రత్యేక పంచాయతీలుగా చేశారని, నేడు మరికొన్ని తండాలు నూతన జీపీలుగా ఏర్పడ్డాయని, ఈ ఘనత కేసీఆర్‌దే అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. మండలంలో నూతన జీపీలుగా ఏర్పడిన తండాల్లో గిరిజన నాయకులు, తండా వాసులతో కలిసి గురువారం మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. పటాకులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వంలోనే తండాల్లో మౌలిక సదుపాయాలు కల్పించారన్నారు. అన్ని విధాలా అభివృద్ధి చెందాయన్నారు. బీఆర్ఎస్ నాయకులు పటేల్ నాయక్, భాస్కర్‌రావు, వెంకన్న, యాకన్న, సతీశ్, సోంబాబు, సుధాకర్, నర్సింహ, రెడ్యా, బాలు, సోమ్లా, భిక్షం, గిరిజన తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించాలి

కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 8: ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వేడుకలపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. స్వాతంత్ర్య వేడుకలకు వచ్చే సమరయోధులకు సీనియర్ సిటిజన్స్, ప్రజాప్రతినిధులకు ప్రొటోకాల్ ప్రకారంగా అధికారులు సంసిద్ధం చేయాలన్నారు. వర్షపాతం నేపథ్యంలో తగిన ఏర్పాట్లకు సిద్ధంగా ఉండాలని, వివిధ శాఖలు సాధించిన అభివృద్ధి పథకాల నోట్స్‌ను సిద్ధం చేయాలన్నారు. శకటాలు, ఎగ్జిబిట్స్, స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని, సాంస్కృతిక కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. ఆర్డీవో అలివేలు, జడ్పీ సీఈవో నర్మద, డీఈవో రామారావు, సీపీవో సుబ్బారావు పాల్గొన్నారు.

పచ్చదనం, పరిశుభ్రతతోనే ఆరోగ్యం

- జిల్లాలో కొనసాగిన 'స్వచ్ఛదనం- పచ్చదనం'
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రత్యేకాధికారులు, వైద్యసిబ్బంది, ప్రముఖులు

డోర్నకల్ : పారిశుధ్యంపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ వీరన్న

డోర్నకల్, ఆగస్టు 8: పచ్చదనం, పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. గురువారం డోర్నకల్ మైనార్టీ పాఠశాలలో 'స్వచ్ఛదనం– పచ్చదనం'పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. అనంతరం మైనార్టీ పాఠశాలలో నీటి నిల్వల్లో ఆయిల్ బాల్స్ వేసి, పిచ్చిమొక్కల నివారణకు గడ్డి మందు స్ప్రే చేయించారు. మున్సిపల్ కమిషనర్ నరేశ్‌రెడ్డి, వైస్ చైర్మన్ కేశబోయిన కోటి లింగం, ప్రిన్సిపాల్ రిజ్వానా, కౌన్సిలర్ పర్వీన్ సూల్తానా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు అజిత్‌మియా, బీఆర్ఎస్ నాయకుడు గౌస్, సీనియర్ అసిస్టెంట్ నాగరాజు, హెల్త్ అసిస్టెంట్ అహ్మద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కన్నెగుండ్ల జీపీలో 'స్వచ్ఛదనం– పచ్చదనం'లో భాగంగా పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. జ్వరపీడితులను పరీక్షించి మందులు అందజేశారు. ప్రజలు పరిశుభ్రత పాటించాలని ఎంపీడీవో శ్రీనివాసరావు సూచించారు. పంచాయతీ కార్యదర్శి సింగారపు నరేశ్, సాయితేజ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామగ్రామాన పారిశుధ్య కార్యక్రమాలు

పెద్దవంగర/ నర్సింహులపేట/మహబూబాబాద్ రూరల్/ ఇనుగుర్తి/ నెల్లికుదురు/ తొర్రూరు/దంతాలపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛదనం– పచ్చదనం' కార్యక్రమం గురువారం జిల్లా కేంద్రంతో పాటు, మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామాల్లో కొనసాగింది. ప్రత్యేకాధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. పలు మండలాల్లో మొక్కలు నాటారు. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులకు పరిశుభ్రతపై వివరించారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. పారిశుధ్యంలో సపాయిల పాత్ర కీలకమని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. తొర్రూరులో గురువారం 'స్వచ్ఛదనం–పచ్చదనం'లో భాగంగా కమిషనర్ శాంతికుమార్, వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు వార్డుల్లో ఫీవర్ సర్వే, సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

స్టాఫ్ నర్సుతో అసభ్యంగా ప్రవర్తించిన డాక్టర్‌పై ఫిర్యాదు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 8: జిల్లాలోని ఏరియా దవాఖానలో డ్యూటీలో ఉన్న మహిళా స్టాఫ్ నర్సుపైతో అసభ్యంగా డాక్టర్ ప్రవర్తించిన ఘటన గురువారం చోటు చేసుకున్నది. బుధవారం రాత్రి డ్యూటీలో భాగంగా డాక్టర్ గోపీ ఆపరేషన్ థియేటర్‌లో విధులు నిర్వహిస్తుండగా, అక్కడే విధులు నిర్వహిస్తున్న ఓ స్టాఫ్ నర్సును అసభ్య పదజాలంతో దూషించి, ప్రవర్తించారని విశ్వసనీయ సమాచారం. డాక్టర్ ప్రవర్తన చూసి ఆ నర్సు మానసికంగా బాధపడుతూ ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై శ్రీనివాసరావును వివరణ కోరగా.. డాక్టర్‌పై స్టాఫ్ నర్సు ఫిర్యాదు చేసిందని, వెంటనే మెడికల్ డైరెక్టర్‌కు సమాచారం ఇచ్చామని, జిల్లా వైద్య ఉన్నత అధికారులు, ఎస్పీకి ఫిర్యాదు చేశామన్నారు.

కోర్టు వాయిదాలకు రాని ముగ్గురికి జైలు

మరిపెడ, ఆగస్టు 8: కోర్టు వాయిదాలకు హాజరుకాని ముగ్గురు వ్యక్తులను జైలుకు పంపించినట్లు ఎస్సై తాహెర్‌బాబా తెలిపారు. సోమ్లతండాకు చెందిన సురేశ్, యల్లంపేటకు చెందిన ఉపేందర్, సీతారాంపురానికి చెందిన లింగయ్యపై నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ అయ్యింది. కాగా, తొర్రూరు సివిల్ జడ్జి మట్ట సరిత ఎదుట హాజరు పరిచామన్నారు. వారి ఆదేశాలసారం జైలుకు పంపించామని ఎస్సై తాహెర్‌బాబా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు కానిస్టేబుల్ రామ్‌నారాయణ ఉన్నారు.

కోర్టు సెంటర్‌లో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

'న్యాయవాదులకు రక్షణ కల్పించాలి'

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 8: న్యాయవాదులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని మానుకోట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కీసర పద్మాకర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని కోర్టు సెంటర్‌లో అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పద్మాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. జనగామ పోలీస్ స్టేషన్‌లో న్యాయవాదులపై జరిగిన దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. ప్రభుత్వం వెంటనే జనగామ సీఐ, ఎస్సైలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మేక సురేశ్‌రెడ్డి, వెంకటయ్య, తుంపిళ్ల శ్రీనివాస్, సత్యనారాయణ, కృష్ణయ్య, దర్శనం రామకృష్ణ పాల్గొన్నారు.

తండాల్లో సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 8: గిరిజన తండాల్లోని సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సేవాలాల్ సేన రాష్ట్ర కో కన్వీనర్ ధరావత్ వెంకన్ననాయక్ అన్నారు. గురువారం పట్టణంలో సేన జిల్లా కన్వీనర్ గుగులోత్ నందులాల్ అధ్యక్షతన న్యూ కూరగాయల మార్కెట్ వద్ద ఈ నెల 18 చేపట్టనున్న సదస్సు కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రాంబాబు, సురేశ్, బాలునాయక్, నరేందర్, స్రవంతి, మోహన్, సుమన్ పాల్గొన్నారు.

స్పోర్ట్స్ జిల్లా అధికారిగా కొమ్మాలు..

గంగారం, ఆగస్టు 8 : స్పోర్ట్స్ జిల్లా అధికారిగా మండలంలోని మడగూడ (బాలుర)పాఠశాలలో పీడీగా పనిచేస్తున్న కొమ్మాలు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు జిల్లా గిరిజన సంక్షేమశాఖ డీటీడీవో ఏవో కృష్ణార్జున్‌రావు చేతుల మీదుగా ఉత్తర్వులు స్వీరించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం రాములు, వ్యాయామ, ఉపాధ్యాయులు కొమ్మాలుకు అభినందనలు తెలిపారు.

'ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి'

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 8: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్(ప్రజాపంథా) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాయం చిన్న చంద్రన్న అన్నారు. గురువారం పట్టణంలో పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ అనేక హామీలు ప్రకటించి గెలిచిన తర్వాత పేదల సమస్యలను విస్మరించిందన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలన్నారు. కొత్తపల్లి రవి, వీరన్న, సూర్యం, వెంకటేశ్వర్లు, సత్యం, పైండ్ల యాకయ్య, రంగయ్య, సురేశ్ పాల్గొన్నారు.

మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి

డోర్నకల్, ఆగస్టు 8: రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ అధికారి మరియన్న అన్నారు. గురువారం అమ్మపాలెంలో ఆయిల్‌ఫామ్, పత్తి, వరి పంటలను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించి మాట్లాడారు. పంటల సాగు వివరాలు నమోదు చేసుకోవాలని, పంట మార్పిడిలో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలన్నారు. ఏఈవోలు కర్ణ, అవినాశ్, చరణ్, రైతులు పాల్గొన్నారు.

'మహిళను వేధించిన వారిపై చర్య తీసుకోవాలి'

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 8: దళిత మహిళను వేధించిన షాద్‌నగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రామిరెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ అన్నారు. గురువారం పట్టణంలో బీఎస్పీ ఆధ్వర్యంలో ధర్నా చేసి మాట్లాడారు. బాధిత కుటుంబానికి రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాములు, నరేశ్, చాణక్య, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

కారు ఢీకొని వృద్ధుడి మృతి

మరిపెడ, ఆగస్టు 8: మరిపెడ మండలం యల్లంపేట శివారులో కారు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన గురువారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మరిపెడ నుంచి తొర్రూరుకు వెళ్తున్న కారు అదే రూట్‌లో నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధుడిని ఢీకొట్టింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్సై సంతోష్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియ జేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, బాబునాయక్ తండా గ్రామ కాపుదస్తులగు శ్రీ తేజావత్ రేన్య, తండ్రి: భీమ్య, నివాసం: గ్రామము బాబునాయక్ తండా, మండలం మహబూబాబాద్, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం. 8393/2018, తేది: 11-10-2018, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిష్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికేని ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (7) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని సర్వే నెం. 436/ఎ1, మింజూంలే ప్లాట్ నెం. 13 & 14 లలోని విస్తీర్ణం 367.86 చ.గ. లేదా 307.57 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: 15 ఫీట్ల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.7 మరియు బాబు స్థలం, ఉత్తరం: ప్లాట్‌నెం 12 లోని స్థలం, దక్షిణం: ప్లాట్‌నెం 15 లోని స్థలం.

తేది. 23-04-2023

ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్, మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

ప్రతి స్కూల్ నుంచి సైన్స్ ప్రాజెక్ట్ తయారు చేయాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 8: జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల నుంచి తప్పనిసరిగా సైన్స్ ప్రాజెక్టు తయారు చేయాలని డీఈవో రామారావు అన్నారు. గురువారం పట్టణంలోని కంకర బోర్డు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో నిర్వహించిన సైన్స్ ప్రాజెక్ట్‌ల శిక్షణకు ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో డీఎస్‌వో అప్పారావు, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వర్షం వస్తే ఇళ్లలోకి వరద

ఇబ్బందుల్లో మడిపల్లి ప్రజలు

మడిపల్లిలో వరదలో వస్తున్న మహిళలు

తొర్రూరు, ఆగస్టు 8: వర్షం వచ్చిందంటే మండలంలోని మడిపల్లి కాలనీలోని ఇళ్లన్నీ నీటిలో మునిగిపోవాల్సిందే. ఇటీవల కొత్తగా రోడ్డు నిర్మించగా ఇరువైపులా సైడ్ కాల్వలు లేకపోవడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో వరద మోకాళ్లలోతుగా ఇళ్లలోకి చేరుతున్నది. దీంతో ఇండ్లలోని సామాగ్రి మునిగిపోతున్నదని, బయటకు రావాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

జిల్లా వ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళనలు

బయ్యారం : ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న జీపీ సిబ్బంది

మహబూబాబాద్ రూరల్/ డోర్నకల్/ గార్ల/ ఇనుగుర్తి/ దంతాపల్లి/ కేసముద్రం/ బయ్యారం/ నెల్లికుదురు, ఆగస్టు 8: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరికుంట్ల నాగన్న, జీపీ కార్మికుల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జీపీ కార్మికులతో అనేక పనులు చేపిస్తూ తక్కువ వేతనం అందిస్తోందని, కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలన్నారు. జీవో 51ని రద్దు చేసి కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యా కల్పించి, కార్మికులు చనిపోతే వారి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లాలోని మండల కేంద్రాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేసిన తమ నిరసనలు చేశారు. డోర్నకల్‌లో సీఐటీయూ మండల కార్యదర్శి దాసరి మల్లేశం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. గార్లలో సీఐటీయూ మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, పిడమర్తి దాసు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఇనగుర్తిలో జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సంఘం అధ్యక్షుడు బోళ్ల రాములు ఆధ్వర్యంలో సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజు గురువారం తహసీల్దార్ కార్యాలయంలో డీటీ ఆకుల రవికి వినతిపత్రం అందజేశారు. దంతాలపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట జీపీ సిబ్బంది ఒకరోజు సమ్మెలో కూర్చున్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మెకు యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరబాబు సంఘీభావం తెలిపారు. కేసముద్రం జీపీ కార్మికులు సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజ్ ఆధ్వర్యంలో గాంధీ సెంటర్ నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేసి మాట్లాడారు. బయ్యారం మండల కేంద్రంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు వల్లాల వెంకన్న ఎంపీడీవోకు వినతిపత్రం అందించారు. నెల్లికుదురుమండల కేంద్రంలోని విశ్రాంతి భవనం నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు జీపీ కార్మికులు ర్యాలీగా వెళ్లి ఎంపీడీవో బాలరాజుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం సీఐటీయూ మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు మాట్లాడారు.


రెడ్యానాయక్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మాజీ ఎమ్మెల్యే రెడ్యాకు సన్మానం

చిన్నగూడూరు, ఆగస్టు 8: బాల్యతండా నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడిన సందర్భంగా కురవి మండల బీఆర్ఎస్ నాయకులు, తండావాసులు గురువారం ఉగ్గంపల్లిలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించారు. కురవిలోని బాల్యతండాను నూతన పంచాయతీగా ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పిచ్చిరెడ్డి, సొసైటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, పార్టీ యూత్ రాష్ట్ర నాయకుడు రవినాయక్, గ్రామ అధ్యక్షుడు మధు, మాజీ సర్పంచ్ కొండయ్య, నాయకులు సతీస్, రాందాస్ ఉన్నారు.

'టీజీ ఐ-పాస్' వినియోగించుకోవాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 8: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన టీజీ ఐ–పాస్ పథకాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పరిశ్రమశాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు జిల్లాలో 19 దరఖాస్తులు వచ్చాయని, అందులో 13 దరఖాస్తులను పరిశీలించామని, టీ ప్రైడ్ పథకం ద్వారా రూ.10 లక్షలలోపు రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైనవారికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర్చాలని కలెక్టర్ తెలిపారు.

విహార యాత్రలకు అద్దెకు ఆర్టీసీ బస్సులు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 8: మానుకోట ఆర్టీసీ డిపో నుంచి విహారయాత్రకు అద్దె బస్సులు తీసుకునే ప్రయాణికుల కోసం 10 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు డిపో మేనేజర్ శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుంచి ఈ నెల చివరకు బస్సులు బుక్ చేసుకున్న వారికి రాయితీ వర్తిస్తుందని, 9948214022 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 8: ఎస్సీ సుధీర్‌రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు పోలీసులు గుడుంబా స్థావరాలపై దాడులు చేశారు. గురువారం పలు ప్రాంతాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన బెల్లం, పటిక, గుడుంబాను స్వాధీనం చేసుకొని అబ్కారీశాఖ ఆధ్వర్యంలో పారబోసినట్లు తెలిపారు. మానుకోట టౌన్ పరిధిలో 940కిలోల నల్లబెల్లం, 42కిలోల పటిక, డోర్నకల్‌లో 15వేల కిలోల నల్లబెల్లం, 800 కిలోల పటిక, మానుకోట రూరల్‌లో 11,500 కిలోల నల్లబెల్లం, 467 కిలోల పటిక, కేసముద్రంలో 5,800 కిలోల నల్లబెల్లం, 100 కిలోల పటిక, కురవిలో 700 కిలోల నల్లబెల్లం, 500 కిలోల పటిక, బయ్యారంలో 2,200 కిలోల నల్లబెల్లం, 80కిలోల పటిక, గార్లలో 1800కిలోల నల్లబెల్లం, 80కిలోల పటికను పారబోసినట్లు తెలిపారు.

సబ్ స్టేషన్‌లోకి చేరిన నీరు,(ఇన్‌సెట్) కుంట మత్తడి పూడ్చిన దృశ్యం

రూప్లాతండా జీపీ పరిధిలో కుంటను పంచుకున్నారు. ఐదు గురు ఇండ్లు నిర్మించుకోగా మిగిలిన వారు తమ వాటకు వచ్చిన భూమి, కుంటలో మట్టి తీసి నీరు రాకుండా పోశారు. దీంతో వర్షపు నీరు విద్యుత్ సబ్‌స్టేషన్‌తో పాటు పక్కనే ఉన్న పంట పొలంలో నిలిచింది. సబ్‌స్టేషన్‌లో మాస్టర్ ఎర్త్ వద్ద వర్షపు నీరు నిల్వడంతో విద్యుత్ షాక్ వచ్చే అవకాశముందని ఆపరేటర్లు, సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. నీరు వెళ్లే దారి లేక పోవడంతో రైతులు, ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. –నర్సింహులపేట, ఆగస్టు 8

ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ మోసం

- అమలయ్యే వరకూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం
- జడ్పీ మాజీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు

సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బిందు

బయ్యారం, ఆగస్టు 8: ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ సర్కారు ప్రజలను మోసం చేసిందని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వీబీటీ ఫంక్షన్ హాల్‌లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం 8 నెలలు గడుస్తున్నా అమలు చేయడం లేదన్నారు. మాయ మాటలు చెప్పిన కాంగ్రెస్ నిజస్వరూపం ప్రజలకు తెలిసిందన్నారు. నేడు రైతులు, నిరుద్యోగులు, ప్రజలు, అధికారులు అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు, చిన్నారులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో అన్నివర్గాల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, నాటి రోజులు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేకపోతే ప్రజల పక్షాన బీఆర్ఎస్ ఉద్యమిస్తుందని తెలిపారు. అదేవిధంగా ప్రజలకు సేవ చేసే అవకాశం తనకు కల్పించిన మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌కు రుణపడి ఉంటానన్నారు. మాజీ ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే హరిప్రియానాయక్ సహకారం మనువలేనిదన్నారు. సమావేశంలో జిల్లా నాయకుడు అంగోత్ శ్రీకాంత్, మండల నాయకులు ఏనుగుల ఐలయ్య, జర్పుల శ్రీను, జగన్, బండమీది సంపత్, లక్ష్మణ్, వీరబాబు, రేఖా యాకన్న, ఉదయ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

దంతాలపల్లి, ఆగస్టు 8: మండలంలోని కుమ్మరికుంట్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అడిగితే పిల్లలను బెదిరిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. గురువారం విద్యార్థుల తల్లిదండ్రులు పాఠ్యాయులను నిలదీశారు. మెత్తబడిన, పురుగులు వచ్చిన భోజనాన్ని పిల్లలకు పెడుతున్నారని తెలిపారు. మళ్లీ ఇలా జరిగితే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

పార్కు ఆవరణలో ట్యాంక్ నిర్మాణం సరికాదు

పార్క్ స్థలంలో నిర్మాణాలు సరికాదని చెబుతున్న వాకర్స్

తొర్రూరు, ఆగస్టు 8: పార్కు ఆవరణలో ట్యాంక్ నిర్మాణం సరికాదని వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, స్థానికులు, క్రీడాకారులు, యువకులు కోరారు. గురువారం వారు మాట్లాడుతూ ప్రతిరోజు పట్టణానికి చెందిన ప్రజలు వాకింగ్ చేయడానికి అధిక సంఖ్యలో వస్తారని, ఈ పార్క